LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో గ్లకోమా అవగాహనా వారం

*విద్య, పరిశోధన మరియు అనుకూలవాదం ద్వారా గ్లకోమావలన పునరుద్ధరించలేని అంధత్వ నిర్మూలన*

**హైదరాబాద్, మార్చ్ 7, 2019: ప్రపంచ గ్లకోమా వారాన్ని** పురస్కరించుకుని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) **మార్చి 10-15 తేదీలలో** పెద్దలను మరియు పిల్లలనుకూడా ప్రభావితంచేసే కంటి వ్యాధిపై ప్రజల దృష్టిని తీసుకురావడానికి ఒక కార్యక్రమాల శృంఖలను యోచిస్తున్నది. భారతదేశంలో పునరుద్ధరించలేని అంధత్వానికి ముఖ్యకారణంగా చూడబడుతున్న గ్లకోమాగురించి మరింత అవగాహన మరియు జ్ఞానాన్ని పెంచడానికి **మార్చి 10**వ తేదీన ఒక **గ్లకోమా అవగాహనా నడక**ను నిర్వహిస్తున్నారు. క్రమబద్ధంగా కంటిపరీక్ష చేయంచుకోవలసిన అవసరం మరియు స్టెరాయిడ్ దీర్ఘకాల ఉపయోగం దుష్పరిణామాలగురించి ప్రజలకు అవగాహన కలిగించడానికి ఒక **గ్లకోమా విద్యా ఫోరం**నుకూడా **మార్చి 15**వ తేదీన నిర్వహిస్తున్నది.

"పునరుద్ధరించలేని అంధత్వానికి ప్రముఖ కారణం మరియు దృష్టి వైకల్యానికి ప్రధాన కారణం కావడంవలన సార్వత్రిక ఆరోగ్య కవరేజీ పంపిణీకి మన వ్యూహాలలో గ్లకోమా సంరక్షణ మరియు నిర్వహణ ఒక భాగంగా ఉండాలి. రోగి అవగాహనా లేమి గ్లకోమాను మిలియన్ల రోగులలో పునరుద్ధరించలేని దృష్టి వైకల్యానికి కారణమయ్యే అధిక సంభావ్యతగల ఒక అత్యంత ప్రమాదకర పరిస్థితిగా చేస్తుంది. గ్లకోమా నివారణ మరియు త్వరిత చికిత్స ఈ వ్యాధితో పోరాటంలో కీలక అంశాలు," అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గ్లకోమా సేవల అధిపతి **డా శిరీషా సెంథిల్.**

భారతదేశంలో 12 మిలియన్ల ప్రజలు, అంటే అంధత్వంలో 12.8% ప్రభావితులవుతున్నారు. భారతదేశంలో అంధత్వం అధిక శాతానికి కారణం నిర్ధారణ చేయబడని గ్లకోమా. 2020 నాటికి ఏదో ఒక రకమైన గ్లకోమాతో దాదాపు 80 మిలియన్ల ప్రజలు నివసిస్తారని అంచనాలు సూచిస్తున్నాయి. గ్లకోమా ఉన్న చాలామందికి అంధత్వం మొదలయ్యేవరకూ నిర్ధారణ జరగడంలేదు. గ్లకోమా ఒక సంక్లిష్టమైన స్థితి. కంటి నరానికి హాని మరియు దృష్టి క్షేత్ర నష్టానికి దారితీసే ఒక పరిస్థితుల సమూహం. జాతి, కుటుంబ చరిత్ర, అధిక మయోపియా మరియు వయస్సువంటి ఇతర కారకాలతోసహా అత్యధిక ఇంట్రాక్యులర్ ఒత్తిడి గ్లకోమాకు ఒక "ప్రమాద కారకం".

అత్యంత ప్రబలమైన **ప్రైమరీ ఓపెన్ యాంగిల్ గ్లకోమా**లోచూపుపోవడం నిశ్శబ్దంగా, మెల్లగా. క్రమక్రమంగా ఉంటుంది. ఇది సాధారణంగా పార్శ్వదృష్టిని (పెరిఫెరల్ విజన్) ముందు ప్రభావితం చేసి, అది పెరుగుతున్నప్పుడు కేంద్ర దృష్టి పోతుంది. కంటి గాయాలు ట్రామాటిక్ గ్లకోమా లేదా సెకండరీ గ్లకోమాకు కారణం కావచ్చు. కాబట్టి మీ కంటిని గాయాలనుంచి కాపాడుకోవడం గ్లకోమా నివారణకు మరొక మార్గం.

LV Prasad Eye Institute

జాన్ హాప్కిన్స్ పరిశోధకుల ప్రకారం వారసత్వంతో సహా గ్లకోమా ప్రమాద కారకాల గురించిన జ్ఞానం లేకపోవడమనేది రోగి విద్య లేమినుంచి వస్తుంది. భారతదేశంలో గ్లకోమా బారినపడిన 40 ఏళ్ళు లేదా పై వయసువారు దాదాపు 11.2 మిలియన్లు, అంధులు 1.1 మిలియన్లు ఉన్నారు. భారతదేశంలో 40 ఏళ్ళు లేదా ఆ పైబడిన వయస్సువారిలో ప్రతి ఎనిమిదవ వ్యక్తి లేదా అంచనావేసిన 309 జనాభాలో దాదాపు 40 మిలియన్లకు గ్లకోమా ఉన్నది లేదా వ్యాధి వచ్చే ప్రమాదమున్నది. అభివృద్ధి చెందిన దేశాలలోని 40% నుంచి 60% తో పోల్చిచూస్తే గుర్తించబడని గ్లకోమా కేసులు భారతదేశంలో 90% ఉన్నాయి. ఆఫ్తల్మాలజిస్ట్ వద్దకు వెళ్లేసరికి ఈ రోగులలో చాలామంది వ్యాధివలన దృష్టి వైకల్యం కలిగి ఉంటున్నారు లేదా శాశ్వతంగా అంధులయిపోతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐ డిజీజ్ స్టడీ (ఏపిఈడిఎస్) ప్రకారం బాల్య గ్లకోమా 3300 జననాలలో ఒకరికి వస్తుంది. రక్తసంబంధీకుల వివాహాలలో జన్మించిన పిల్లలలో ఇది సర్వసాధారణం. బాల్య గ్లకోమా చాలా కేసులలో ఆరు నెలల వయసుకు ముందే నిర్ధారించబడుతుంది. అందులో 80% మొదటి సంవత్సరంలోనే నిర్ధారించబడుతుంది. వ్యాకోచించిన లేదా మసకబారిన కళ్ళు, ఎరుపుదనం, తరచుగా నీరుకారడం, కాంతిలో కళ్ళు మూసుకోవడంవంటి లక్షణాలను గుర్తించడం చాలా కీలకమైనది. త్వరిత రోగ నిర్ధారణ చాలా ముఖ్యం ఎందుకంటే మయోపియా మరియు యాంబ్లియోపియా వంటి తదుపరి సమస్యలుకూడా దృష్టి తగ్గడానికి కారణమవచ్చు.

శరీరంలో వాపులు కలిగించే వివిధ అనారోగ్యాలకు స్టెరాయిడ్లు ముఖ్యమైన చికిత్సగా వాడబడుతున్నాయి. వ్యాధి చికిత్సలో ఈ మందులు అవసరంకావచ్చు కానీ, విచక్షణారహితంగా మరియు దీర్ఘకాలం వీటి వాడకం స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమాకు కారణమవచ్చు. స్టెరాయిడ్ వాడకంతో కంటిలోపల ఒత్తిడి పెరగడంవలన **స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమా** వస్తుంది. స్టెరాయిడ్ వాడకం తరువాత ఈ అధిక కంటి ఒత్తిడి ఒక వారంలో రావచ్చు లేదా నెలలు లేదా సంవత్సరాలపాటు ఆలస్యం అవచ్చు. సాధారణ జనాభాలో దాదాపు 5% "స్టెరాయిడ్ స్పందన", అంటే స్టెరాయిడ్ల వాడినప్పుడు స్టెరాయిడ్ ప్రేరిత గ్లకోమా రావచ్చు. ఇది తుదకు కంటి నరానికి హాని కలిగిస్తుంది. గ్లకోమా ఒక పురోగమించే స్థితి. చికిత్స చేయకుండా ఉంటే ఇది త్వరితంగా అభివృద్ధి చెంది అంధత్వానికి దారితీయవచ్చు.

## గ్లకోమాను నివారించడానికి మీరేమి చేయవచ్చు?

ప్రస్తుతం గణనీయమైన గ్లకోమా హానిని నివారించడానికి క్రమబద్ధమైన కంటిపరీక్షలు అత్యుత్తమ పద్ధతి. త్వరితంగా గుర్తించడం మరియు జాగ్రత్తగా జీవితకాల చికిత్స చాలామందిలో దృష్టిని నిర్వహించగలుగుతుంది. సాధారణంగా, ఈ క్రింది వయస్సులలో గ్లకోమాకొరకు పరీక్ష తప్పనిసరిగా చెయ్యాలి:

- 40 ఏళ్లకు ముందు, ప్రతి రెండునుంచి నాలుగు సంవత్సరాలకు;
- 40 నుంచి 54 ఏళ్ల మధ్య, ప్రతి ఒకటి నుంచి మూడు సంవత్సరాలకు;
- 55 నుంచి 64 ఏళ్ల మధ్య, ప్రతి ఒకటి నుంచి రెండు సంవత్సరాలకు;

L V Prasad Eye Institute

- 65 ఏళ్ల తరువాత, ప్రతి 6 నుంచి 12 నెలలకు;
- అత్యంత ప్రమాద కారకాలున్న ఎవరైనా 35 ఏళ్ల తరువాత ప్రతి సంవత్సరం పరీక్ష చేయబడాలి.

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 179 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్

ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org